వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 23 మార్చి 2025

### ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు

# ప్రత్యేక బస్సులు ఏర్పాటు

**బద్వేలు అర్బన్ ,మార్చి 22 ,ప్రభాతవార్త**

ఏప్రిల్ నెల ఆరవ తేదీ నుంచి ఒంటిమిట్టలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకై బద్వేలు ఆర్టీసీ నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు. ఈ మేరకు ప్రతిరోజు ఉదయం 7:30 నుంచి 9:30 గంటల వరకు రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు జరుగుతాయని అన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 6వ తేదీ ఉదయం ధ్వజ రోహణం, రాత్రి శేష వాహనం 7వ తేదీ తేదీ ఉదయం వేణుగా అలంకారం రాత్రి హంస వాహనం, 8వ తేది ఉదయం వటపత్ర సాయి అలంకారం రాత్రి సింహ వాహనం, 9వ తేదీ ఉదయం నవనీత కృష్ణా అలంకారం రాత్రి హనుమంత వాహనం పై స్వామివారు దర్శనమివ్వనున్నారని అలాగే 10వ తేదీ ఉదయం మోహిని అలంకారం. రాత్రి గరుడసేవ 11వ తేదీ ఉదయం శివ ధనుర్భాన అలంకరణ రాత్రి కళ్యాణోత్సవం, 12వ తేదీ రథోత్సవం, 13 వ తేదీ ఉదయం కాళీయ మర్దన అలంకారం, 14వ తేదీ ఉదయం చక్రస్నానం రాత్రి ధ్వజారోహణం అలాగే ఏప్రిల్ 15వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం నిర్వహించనున్నట్లు తెలిపారు. 11 4 2025వ తేదీ నుంచి బస్సు సర్వీసులు బద్వేల్ నుంచి సాధారణ చార్జీలతో ఒంటిమిట్టకు నడప నున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వద్దిరాలలో చుక్కలు చూపిస్తున్న వడగండ్ల వాన..

**జమ్మలమడుగు, మార్చి 22, ప్రభాతవార్త:**

మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో వడగండ్ల వాన పడింది. పేరుకే ఎండాకాలం కానీ శనివారం వద్దిరాలలో వానా కాలం తలపించింది. చింత చెట్టుకు చింతకాయలు టపా టపా రాలినట్లు చూస్తుండగానే బజార్లలో నీళ్లు పారాయి. కనీ వినీ ఎరుగని వాన ఈ వానకు పాత రేకుల షెడ్లు కూడా కూలిపోయాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే టప్పుడు చెట్లు, టవర్లు, పోల్స్, పొలాలు బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సురక్షితమైన భవనాలలో ఉండమని ఏపీ విపత్తుల సంస్థల సెల్‌ఫోన్లకు కూడా సంక్షిప్త సమాచారం అందుతోంది.

# సమ్మర్ ఫ్రూట్ పుచ్చకాయ..!

- వేసవి తాపాన్ని తీరుస్తున్న వాటర్ మెలాన్..
- దాహం తీర్చే పోషకాలమయం..
- రైతు కంటే వ్యాపారులే అధికంగా లబ్ది..

**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)**

సమ్మర్ పర్ఫెక్ట్ ఫ్రూట్‌గా పుచ్చకాయ ప్రసిద్ధి చెందింది. 90 శాతం పైగా నీరును కలిగిన పుచ్చకాయను కర్బూజ అని కూడా అంటారు. ఈ పుచ్చకాయ డీ హైడ్రేషన్ నుండి సంపూర్ణ రక్షణ ఇచ్చే పండుగా కూడా వైద్యులు చెపుతున్నారు. పుచ్చకాయను డైట్‌లో తీసుకుంటే ఉక్కపోత, వడదెబ్బ నుండి రక్షణ లభిస్తుంది. చెమట రూపంలో కోల్పోయ్యిన నీరు తిరిగి శరీరానికి అందించే పుచ్చకాయలో దాహాన్ని తీర్చే పోషకాలు అధికం. పుచ్చకాయ తింటే పొటాషియం వల్ల గుండెకు, ఆరోగ్యానికి మేలు చేస్తుందని, అలాగే పుచ్చకాయలో లైకోపిన్, విటమిన్ ఎ, బి6, సి, యాంటీ ఆక్సిడెంట్స్, అమైనో యాసిడ్స్ లాంటి పోషకాలు పుష్కలంగా ఉండి శరీరానికి ఎంతో మేలు చేస్తాయని, ఈ పండు నుండి ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా అందుతాయని నిపుణులు అందిస్తున్న సలహా. వేసవిలో దాహాన్ని తీర్చే పండుగా పేరున్న పుచ్చకాయకు డిమాండ్ ఎక్కువగానే ఉంది. పుచ్చకాయ పండు తింటే దాహం నుండి బయటపడినట్టే. జీర్ణప్రక్రియకు కూడా పుచ్చకాయ పండు ఉపయోగపడుతుంది. అంతటి విశిష్టత పుచ్చకాయ పండుకు అన్ని వర్గాల్లో పేరుంది. ప్రస్తుతం పట్టణాల్లో ఎక్కడ చూసినా పుచ్చకాయ పండ్లు గుట్టగుట్టలుగా వేసి వాటిని కోసి విక్రయిస్తుంటారు. వీటిని తినేందుకు అన్ని వర్గాల ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపుతుండడం కూడా కనిపిస్తుంది. యాపిల్, ద్రాక్ష, దానిమ్మ తదితర పండ్లతో పోల్చుకుంటే ధరలో పుచ్చకాయ తక్కువగానే ఉంటుంది. అంతేకాక ఈ పండును పేదలు కూడా కొనుగోలు చేసి తినే రీతిలో ధరలు ఉండడం వల్ల కూడా పుచ్చకాయ పండ్లు అన్ని వర్గాలు వేసవి కమ్మని పండుగా కూడా చెపుతుంటారు. ఈ ఏడాది పుచ్చకాయ పంట దిగుబడుల ద్వారా ఆర్థికంగా లబ్ది పొందాలని ఒక ప్రక్క రైతులు ఆశలు ఏ మేరకు సఫలీకృతమవుతాయో వేచిచూడాలి. ఇప్పటివరకు కర్బూజకు మంచి డిమాండ్ ఉండడం వల్ల మంచి ధరలే రైతులకు అందుతున్నాయి. అయితే కాయ నాణ్యతను బట్టి ధరను మార్కెట్‌లో నిర్ణయిస్తారు. కాయ నాణ్యత బాగుంటే ఆ రైతు పంట పండినట్టే. ఈ ఏడాది పుచ్చకాయ ద్వారా రైతులు అధిక శాతం లబ్ది పొందే అవకాశాలే మెండుగా కనిపిస్తున్నాయి. అన్నమయ్య జిల్లాలో పుచ్చకాయ పంటను రైతులు విరివిగా సీజన్‌లో పండించడం జరుగుతూ వస్తుంది. అయితే గత రెండేళ్లుగా సరైన రీతిలో లాభాలు లేని కారణంగా గతంతో పోలిస్తే ఈ ఏడాది ఈ పంట దిగుబడులు వక్కువగా ఉన్నట్టు తెలుస్తుంది. వర్షాలు తక్కువైతే భూమిలో తగినంత పదును లేకపోతే తెగుళ్లు సోకితే పుచ్చకాయ పంట దిగుబడులు తగ్గుతాయి. కాయ నాణ్యత తగ్గుతుంది. అయితే గత ఏడాది వర్షాలు సమస్య లేనందున పుచ్చకాయ పంట దిగుబడులు అధికశాతం రైతులకు బాగానే ఉన్నాయని తెలుస్తుంది. సాధారణంగా ఎకరా పుచ్చకాయ పంట లారీ లోడుకు సరిపోతుంది. సరైన దిగుబడి లేకుంటే రెండు మూడు ఎకరాల పంట గాని లారీ లోడుకు సరిపోదు. ప్రస్తుత పరిస్థితి వరకు చూస్తే పుచ్చకాయ పండు సైజు పెద్దదిగా వచ్చిన రైతులు బాగా లబ్ది పొం దుతుంటే, పండు సైజు తక్కువగా వచ్చిన రైతులు కష్టనష్టాలకు గురవుతున్నారు. పుచ్చకాయ పంట సాధారణంగా 90 దినాల పంట. పుచ్చకాయను మంచి నాణ్యత కలిగిన విత్తనాలను హైదరాబాద్, బెంగుళూరు తదితర ప్రాంతాల నుండి తెప్పించి రైతులు ఎక్కువగా ఈ ప్రాంతంలో పండిస్తుంటారు. పుచ్చకాయ సాగుకు ఎకరాకు ఇరవై నుండి ముపై వేల రూపాయల వరకు ఖర్చవుతుందని తెలుస్తుంది. ఎకరాకు కిలో విత్తనాలు అవసరమవుతాయి. జిల్లా నుండి ఇతర నగరాలకు రవాణా చేసేందుకు కర్బూజ పంటను ఎక్కువగా రైతులు దళారుల ద్వారా, దళారులు లేకుండా వ్యాపార లావాదేవీలు జరుపుతుంటారు. పుచ్చకాయ పంట దిగుబడులు సరిగ్గా రాని సందర్భాల్లో రైతులు నష్టాలు పాలవ్వడం సహజం. అయితే మార్కెట్‌లో లొసుగుల కారణంగా కూడా రైతులు నష్టపోతుంటారు. ఇలాంటివి ఈ ఏడాది జరగకుండా సంబంధిత ఉన్నతాధికారులు తగు విధంగా స్పందించాల్సి ఉంది. కాగా కొంతమంది రైతులు ఆర్థిక ఇబ్బందులు వల్ల పంట చేతికి రాక పూర్వమే అడ్వాన్సులు దళారీల నుండి వాణిజ్యపరమైన ప్రధాన పట్టణాల లోని కొందరు వ్యాపారుల నుండి తీసుకోవడం కద్దు. ఒకొక్కపారి మార్కెట్‌లో అధిక ధర పలికినప్పటికి దళారీలు గాని, వ్యాపారస్తులు గాని ముందు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారమే డబ్బులు చెల్లించడం వలన ఒకొక్క మారు రైతులు నష్టాలు ఎదుర్కొనాల్సి వస్తుందని తెలుస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని పంట చేతికి వచ్చి గిట్టుబాటు ధర లభించే వరకు రైతు పెట్టుకున్న ఆశలు నెరవేరడం లేదు. పుచ్చకాయ పంట పండించే రైతు కంటే వ్యాపారులే అధికంగా లబ్ది పొందుతున్నట్టు సమాచారం. ఎందుకంటే వ్యాపారులు పుచ్చకాయ పంటను రైతుల నుండి కిలో లెక్కన కొనుగోలు చేస్తుండడం కద్దు. నాణ్యతను బట్టి పుచ్చకాయ ధరను కిలోల లెక్కన రైతుల నుండి వ్యాపారులు కొనుగోలు చేసి వ్యాపారులు రెట్టింపు ధరకు అమ్ముతున్నారు. చిన్న వ్యాపారులైతే పుచ్చకాయ కాయను కోసి ముక్కలు చేసి అమ్మకాలు సాగించే వారు అధికమని చెప్పవచ్చు. ఏది ఏమైనా పుచ్చకాయకు వేసవిలో అన్ని వర్గాల నుండి అధికంగా డిమాండ్ ఉండడం వల్ల పంట బాగా చేతికొస్తే అటు రైతులతో పాటు ఇటు వ్యా పారస్తులు అధికంగానే లబ్ది పొందుతుండడం జరుగుతూంది.

### నీటి వనరుల సంరక్షణ కోసమే

# ఉపాధి పథకంతో వ్యవసాయాం

**టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు**

ఊటుకూరులో నీటి కుంట పనులు ప్రారంభిస్తున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త**

నీటి వనరులను సంరక్షించేందుకే ఉపాధి పథకంతో వ్యవసాయానికి అనుసంధానించి పనులు చేపడుతున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. రైతులు తమ పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేస్తే భూగర్భ జలాలు పెరిగి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మండలంలోని ఊటుకూరులో రాయప రాజు పెంచల్ రాజు వ్యవసాయ పొలంలో నీటి కుంట పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు పడితే ప్రతి నీటి బోట్టును ఒడిసి పట్టి, సాగునీటి ఎద్దటి నివారణ కోసం చేపట్టిన సేద్యపు కుంటలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. వ్యవసాయ అవసరాలకు ఈ కుంటలను ఉపయోగించుకుంటూనే వీటిలో చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సాలయ్య, జెఈ మీనా కుమారి, టీ ఏ శోభ, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ ,మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు,సర్పంచ్ ఈశ్వర్, మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పార్లమెంట్ కార్యదర్శి కొండా శ్రీనివాసులు,బిజెపి పార్లమెంట్ నాయకులు చమర్తి మహేష్ రాజు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్,తెలుగు యూత్ పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు, సింగన పరశురాం నాయుడు, సూర్యనారాయణ రాజు,వార్డు మెంబర్ శేఖర్ రాజు, బాలరాజు సుబ్బరామరాజు, శకునాల సుందర్‌రాజు, లవడీ చెంగల్ రాజు, సాంబారు లక్ష్మీనారాయణ, సాలవ కొండయ్య రాజు, లక్ష్మీపతి రాజు, తదితరులు పాల్గొన్నారు.

### వేకా హత్య ఏ 2 సునీల్ యాదవ్ ఫిర్యాదుతో

# ఐదుగురి పై కేసు నమోదు

**అదుపులోకి వైఎస్ అవినాష్ అన్న వాట్సప్ అడ్మిన్ పవన్**

**పులివెందులలో సంచలనం రేకిస్తున్న వైనం**

**పులివెందుల,మార్చి22,ప్రభాతవార్త:**

మాజీమంత్రి వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఏ 2 నిందితుడు వై.సునీల్ యాదవ్ పులివెందుల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఇటీవల విడుదలైన హత్య సినిమాలో నన్ను, నా తల్లిని కించపరిచే విధంగా సన్నివేశాలు చిత్రీకరించారని, ఆ సినిమా నిలుపుదల చేయాలని, తనకు ప్రాణహానీ వుందని ఈనెల 19 న జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్‌ను కలసి సునీల్ యాదవ్ ఫిర్యాదు చేసిన విషయం విధితమే. ఈ క్రమంలో సునీల్ యాదవ్ పులివెందుల పోలీసులకు శనివారం తెల్లవారు జామున మరోమారు హత్య సినీమాలో వున్న సన్నివేశాలను ఉద్దేశ్య పూర్వకంగా పులివెందుల వై.సి.పి నాయకులు, కార్యకర్తలు వాట్సాప్ గ్రూప్‌లలో వైరల్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రధానంగా వై.ఎస్. ఆర్.సి.పి కార్యకర్త సోషియల్ మీడియా యాక్టివిష్ట్ పవన్ కుమార్ అనే వ్యక్తి పులివెందులలో వై.ఎస్ అవినాష్ యూత్ గ్రూప్‌లో హత్య సినిమాలోని సన్నివేశాలను పదే, పదే అన్ని వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ చేస్తున్నారని, అలాగే కడపకు చెందిన వై.ఎసి.పి సోషల్ మీడియా కడప వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ చేస్తున్నారనీ సునీల్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఏ 1 గా వై.ఎస్ అవినాష్ యూత్ గ్రూప్ కుచెందిన వై.సి.పి కార్యకర్త పవన్ కుమార్ , ఏ 2 గా కడప వై.సి.పి సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ పైన , ఏ 3 గా హత్య సినిమా డైరెక్టర్, ఏ 4 గా నిర్మాత, ఏ 5 గా రైటర్ పై పోలీసులు బిఎన్ఎస్ ఐ టి యాక్ట్ 67 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. వీరితో పాటు మరికొంత మంది పై కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.రాత్రి సమయాల్లో కొంత మంది వ్యక్తులు తన ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్నారని సునీల్ యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు తమ నిఘాను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం చోటు చేసుకున్న సంఘటనల పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సునీల్ కు మరింత రక్షణ కల్పించేందుకు పోలీసు అధికారులు చర్యలు తీసుకున్నారు. కాగా హత్య సినీమాలోని సన్నివేశాలను వైరల్ చేసిన సంఘటనలతో కేసులు నమోదు కావడంతో పులివెందులలో సంచలనం రెకెత్తిస్తోంది.

**పోలీసుల అదుపులో వై.ఎస్.ఆర్.సి.పి కార్యకర్త పవన్ కుమార్**

వై.ఎస్.ఆర్.సి.పి కార్యకర్త పవన్ కుమార్ పోలీసులు అదుపులోనికి తీసుకొని విచారిస్తున్నారు. పులివెందుల డిఎస్పి కార్యాలయంలో డీఎస్సీ మురళి నాయక్ విచారించారు. పోలీసులు అడిగిన వాటికి సరియైన సమాధానం చెప్పదలేదని తెలుస్తుంది. అలాగే తన మొబైల్ కూడా పోయిందని పోలీసులకు తెలిపినట్లు సమాచారం. పోస్టులు పెట్టడం వెనక ఎవరి ప్రమేయం ఉంది అని పదేపదే పోలీసులు అడిగినట్లు తెలుస్తుంది. లేదు , తెలియదు అన్న సమాధానం తప్ప మరి ఏమి చెప్పలేదని సమాచారం. దీంతో విచారణ నిమిత్తం పవన్ కడప ఫైబర్ బ్రాంచ్ కు తరలించినట్టు తెలుస్తుంది. విచారించి వదులుతారా,అరెస్టు చేస్తారా తెలియాల్సి ఉంది.

### జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

# జలాన్ని సహజ వనరులను పొదుపుగా వాడాలి

**మైదుకూరు, మార్చి 22, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ జల దినోత్సవం కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ మరియు నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డ్వామా ఏపీడి సుబ్బారెడ్డి మరియు విశ్రాంత ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై విద్యార్థులకు ప్రకృత్వ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. స్వాగత ఉపన్యాసంలో వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, జలాన్ని సహజ వనరులను పొదుపుగా వాడుకోవటం చాలా అవసరమని, రాబోయే తరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని సహజ సంపదలను అందించడమే మన భావితరాలకు ఇస్తున్నటువంటి నిజమైన ఆస్తి అని తెలియజేశారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వనరులను పరిరక్షించాల్సి నటువంటి అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్లోబల్ వార్మింగ్ వల్ల హిమనీనదాలు కరిగి లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే ప్రమాదం ఉన్నదని,వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవలసినటువంటి బాధ్యత ప్రతి పౌరుని పైన ఉన్నదని తెలియజేశారు. డ్రామా ఏపీడీ సుబ్బారెడ్డి, మాట్లాడుతూ జాతీయ ఉపాధి పథకం ద్వారా నీటి కుంటలను తవ్వించడం, నీటి సంరక్షణ పొదుపు వంటి అనేక ప్రభుత్వ పథకాలను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విశ్రాంత ప్రిన్సిపల్ శ్రీరామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ జనాభా పెరిగిపోవటమే అన్ని అనర్థాలకు మూల కారణమని, ప్రకృతి వనరులను తెలివిగా వాడుకోకపోతే మానవ మనుగడకే ముప్పు వాటిల్లి పోతోందని, తద్వారా అన్ని ప్రాణులకు హాని కలుగుతుంది కనుక బాధ్యత కలిగిన పౌరునిగా మొక్కలను నాటడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించటం, పర్యావరణాన్ని పరిరక్షించడం, ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని తెలియజేశారు. అమ్మ సేవా సంస్థ మరియు నెహ్రూ యువ కేంద్ర మైదుకూరు శాఖ బాధ్యులు శివ శంకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలొ యువత పాత్ర కీలకం, కనుక విద్యార్థిని విద్యార్థులు బాధ్యత కలిగిన పౌరులుగా ఇలాంటి సామాజిక అంశాల పట్ల అవగాహన చాలా ముఖ్యమని, అడవుల సంరక్షణ నీటి సంరక్షణ కాలుష్యాన్ని తగ్గించడం, చాలా ముఖ్యమని తెలియజేశారు. చివరిగా ప్రకృత్వ పోటీలో విజేతలుగా నిలిచిన చంద్రిక, బేబీ మరియు వీరభద్రా లకి అతిథులచే బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు రాధారాం, అనురాధ లక్ష్మి, సుబ్బరాయుడు, రామేశ్వర్ రెడ్డి, అయ్యవారు రెడ్డి, నవనీశ్వర్ రెడ్డి, నరసింహారావు, చెన్న రాయుడు, శ్రీనివాసులు తదితర అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### మదనపల్లె అభివృద్ధే అజెండగా

# అసెంబ్లీలో సమస్యల ప్రస్తావన

-రూ.12కోట్లతో సిసిరోడ్లు పూర్తి, మరోపదికోట్లకు ప్రతిపాదనలు

-ఎమ్మెల్యే షాజహాన్‌బాషా వ్యాఖ్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**

మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అసెంబ్లీలో పలు సమస్యలనున ప్రస్తావించినట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 26రోజులు పాటు జరిగిన శాసనసభ బడ్జెట్ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ, విద్య, ముస్లిం మైనార్టీల సమస్యలపై సమగ్రంగా మాట్లాడడానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, స్పీకర్‌లు తమకు అవకాశం ఇచ్చారని తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ పెరిగిపోయిందని దీనికి గానూ రోడ్లు విస్తరణ పనులు చేపట్టాలని సిఎంను కోరామన్నారు. సర్వజన భోదన ఆసుపత్రికి రోగులు ఎక్కువుగా వైద్యంకోసం వస్తుంటారని వారికి మెరుగైన వైద్యం కోసం ఆ సుపత్రిని మరింత అభివృద్ధి చేసే దిశగా చర్యలుచేపట్టాలని కోరినట్లు తెలిపారు. నిమ్మనపల్లె, రామ సముద్రం మండలాలకు రోడ్లు విస్తరణ పనులు, టమోటా ప్రొసెసింగ్ యూనిట్స్‌ను ఏర్పాటు, మదనపల్లె పరిసరాల్లో వంద ఎకరాల్లో ఐటిపార్కుకు భూమి సేకరించి ఎంఎస్ఎంఈ కింద అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంకా కొళ్ళబైలు గ్రామాల్లో తాగునీరు, రోడ్లు వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకొంటామన్నారు. ఎస్ఆర్ఈజిఎస్ కింద రూ.12కోట్లతనోన రోడ్లు వేశామని, మరో పదికోట్లతో రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. పక్స్‌బోర్డు ఆస్తులు, ఎండోమెంట్ ఆస్తులు ఎవరైనా అన్యాక్రాంతం చేస్తే పీడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీలైనంత త్వరగా మదనపల్లె జిల్లా రాబోతోందని, మదనపల్లెకు మహార్థశ వస్తందని తెలిపారు. మే నెలలో తల్లికి వందనంతో పాటు రైతు బరోసా నిధులు అర్హుల ఖాతాల్లో జమ చేయడం కాకుండా జిల్లాల పరిధిలో మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదేళ్ళ విద్యాసాగర్, ఆర్‌జె.వెంకటేష్, మాజీ సర్పంచ్ రెడ్డిరామ్‌ప్రసాద్, టిడిపి నాయకులు నాగయ్య, బొమ్మిశెట్టి పురుషోత్తం, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డప్ప, షంషీర్, బెల్లెరెడ్డిప్రసాద్, మండిపల్లి మధుసూదన్‌రెడ్డి, జెసిబి వేణు, బిల్టర్ రామక్రిష్ణ, కత్తి లక్ష్మన్న, చల్లా నరసింహులు, రాటకొండ శ్రీనివాసులు, రైస్‌మిల్ శివ, హనీనా, శ్యామలమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ పై సమీక్షా సమావేశం

**బద్వేలు ,మార్చి 22 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని అన్నాక్రాంతం కాపాడిన ప్రభుత్వ స్థలాల్లో నిర్వహించిన జిల్లా క్రమబద్ధీకరణ పథకంపై శనివారం ఆర్డిఓ చంద్రమోహన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ మేరకు ఆయన వారికి పలు సంబంధిత స్థలాల గురించి సూచనలు ఇస్తూ15.10.2019 తేది నాటికి అనధికార ఆక్రమణ స్థలంలో నివాస గృహం నిర్మించి నివసిస్తూ ఉండాలని, కుటుంబంలోని మహిళా సభ్యురాలు మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులన్నారు. లబ్దిదారుని కుటుంబం లేదా కుటుంబంలోని ఏ సభ్యుడైనా రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ మునుపటి ఏ గృహ నిర్మాణ పథకంలోనూ ఉండకూడదన్నారు. అలాగే లబ్ధిదారుని కుటుంబానికి లేదా కుటుంబంలోని ఏ సభ్యునికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడా సొంత ఇల్లు/ఇంటి స్థలం ఉండకూడదని తెలిపారు. ఈ పథకం కింద ఎవరైనా వారి కేటాయింపు ఉత్తర్వులను పొందినట్లయితే, అటువంటి లబ్ధిదారులు తమకు కేటాయించిన నివాస యూనిట్‌ను విక్రయించినప్పటికీ, ఇంటి స్థలం కేటాయింపుకు అర్హులు కారని, 300 చదరపు గజాలు పై బడిన నివాస గృహాలకు బేసిక్ వేల్యూ మరియు రిజిస్ట్రేషన్ వేల్యూ లో తగు నిష్పత్తి ప్రకారం చార్జీలు చెల్లించవలెనని తదితర సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, బద్వేలు తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు, గోపవరం తహసిల్దారు త్రిభువన్ రెడ్డి, హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

### 108 వాహనం అందుబాటులో లేక

# ప్రజలు తీవ్ర అవస్థలు

**ముద్దనూరు, మార్చి 22, ప్రభాతవార్త:**

మండల పరిధిలో ముద్దనూరు జమ్మలమడుగు రహదారిలో ఘాట్ రోడ్డు, కడప తాడిపత్రి ప్రధాన రతీయ రహదారి నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా జాతీయ రహదారుల వెంబడి తరుచూ ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి. మండల కేంద్ర ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న ఆపదలో ఉన్నవారిని రక్షించే ఆపద్బాంధవుగా పేరుగాంచిన 108 వాహనం గత 22రోజులుగా మండల కేంద్రంలో అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో ఉన్న 108 వాహనం తరుచు మరమ్మతులకు గురి కావడంతో ఇక్కడ ఉన్న వాహనాన్ని కడపకు తరలించారు ఇంకో వాహనాన్ని ఏర్పాటు చేయకపోవడంతో మండల పరిధిలోని ఉప్పలూరు గ్రామంలో ఆరు సంవత్సరాల చిన్నారి పాపను కారు ఢీ కొనడంతో ఆ పాపను ఓ ప్రైవేట్ వాహనంలో తరలిస్తుండగా మృతి చెందిన ఘటన మరువక మునుపే శుక్రవారం అర్ధరాత్రి పట్టణ కేంద్రంలో ఓ మహిళ గుండెపోటుతో ప్రైవేట్ వాహనంలో వైద్యశాలకు తరలించే లోపే మృతి చెందింది. మండల కేంద్రంలో 108 వాహనం అందుబాటులో ఉంటే సరైన వైద్యం సదుపాయాలు అంది ప్రాణాలు రక్షించే వారేమో అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయాన్ని 108 జిల్లా మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లగా వారంలోపు మరమ్మతులకు గురైన వాహనాన్ని త్వరగా అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి మరొక 108 వాహనాన్ని తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఏప్రిల్ 6 నుండి 14 వరకు కోదండ రాముని బ్రహ్మోత్సవాలు

**11వ తేదీన సీతారాముల కళ్యాణం.. ఏప్రిల్ 1వ కోయిల్ ఆల్వార్ తిరుమంజనం**

**ఒంటిమిట్ట మార్చి 22 ప్రభాతవార్త**

కోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో ఏప్రిల్ 1న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఏప్రిల్ 5న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంట

## తెదేపా నాయకుల చర్చలు సఫలం

**పులివెందుల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త :**

ఎస్ఎంఎస్ కంపెనీ అధికారులతో తెదేపా నాయకులు జరిపిన చర్చలు సఫలం అయ్యారు. ఎస్ఎంఎస్ హెడ్ ఆఫీస్ నుంచి వచ్చిన నిషికాంత్ జి బోరె, ఏజీఎం నరేష్ నాగ్ పూరే అధికారులు శనివారం ఉదయం మబ్బుచింతలపల్లె టిడిపి సీనియర్, ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీనాథ్ రెడ్డి నివాసంలో శ్రీనాద్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి తో కలిసి చర్చించారు. ఎస్ఎంఎస్ కంపెనీలోకి టిడిపి నేతల సిఫార్సులను అనుమతిస్తున్నట్లు అలాగే ఉద్యోగాలు కల్పించడానికి చొరవ చూపుతామని అధికారులు తెలిపారు. అన్యాయంగా తొలగించిన నలుగురు కార్మిక నాయకులను మేనేజ్మెంట్ తో సంప్రదించి వారిని వీలైనంత త్వరలోనే విధుల్లోకి తీసుకునేవిధంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. దీంతో పులివెందుల నియోజకవర్గ టిడిపి నేతలు యురేనియం పరిశ్రమ వద్ద చేయాలనుకున్న సమ్మెను తాత్కాలికంగా విరమించారు.

## ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

**మైదుకూరు, మార్చి 22, ప్రభాతవార్త:**

పట్టణంలో ప్రధాన రహదారుల వెంట వాహనాలు అడ్డుగా పెట్టి వ్యాపారం చేయడం, దుకాణాల ముందు తోపుడు బండ్లు, రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ అడ్డంగా పెట్టడం, రహదారిలో కూర్చొని వ్యాపారాలు కొనసాగించడం వల్ల పట్టణంలో ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు అధికమవడంతో మైదుకూరు ఎస్సై చిరంజీవి, పోలీసు బందోబస్తుతో రహదారిపై ఆక్రమణ వ్యాపారాలు కొనసాగించే వారికి పలు సూచనలు చేసి తొలగించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించేలా దుకాణాలు పెడితే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సమస్యలు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని హెచ్చరించారు. పట్టణంలోని నాలుగు రోడ్లు వెంబడి రోడ్డుపై,ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రేషన్ షాపులలో ఇకెవైసి తప్పని సరి

**సుండుపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:**

మండలంలోని తహసీల్దార్ ఆఫీస్‌లో ప్రభుత్వం వారి ఆదేశానుసారం తహసీల్దార్ దైవాధీనం అధ్యక్షతన డీలర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్ఫోర్స్మెంట్ తహసీల్దార్ తిమ్మారెడ్డిహాజరు అయినారు ఆయన మాట్లాడుతు మండలంలోని ప్రతి డీలర్ పరిధిలోని రేషన్ కార్డులలో ఇకెవైసికాని సభ్యులు తప్పనిసరిగా ఇకెవైసి తప్పనిసరిగా చేయించు కోవాలని తెలియజేసారు. ఇ కె వై సి కాని సభ్యులకు రావలసిన ఒక మనిషి రేషన్ (యూనిట్స్) అనగా 5 కె జి లు బియ్యం ఆగిపోవడం జరుగుతుంది. ఈ విదంగా మండల మొత్తం 5900 మంది ఉన్నారు. అలాగే మండలంలో మొత్తం 44 చౌక దుకాణములు ఉన్నవి. ప్రతి చౌకదుకాణం కింద రేషన్ కార్డులో యూనిట్స్ యొక్క ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ఈ విదంగా 5,900 మంది యూనిట్లలో (1) ఎంతమంది ఊరు విడిచి వెళ్లారు (2)ఎంతమంది చనిపోయినారు(3) ఎంతమంది వేళ్ళు సరిగా పడటం లేదు(4) ఐదు సంవత్సరాల లోపల పిల్లలు ఎంతమంది ఉన్నారు ఇలా కేటగిరి క్రింద అందరిని కూడా మనము నమోదు చేసుకోవాలిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు దైవాధీనం, ఎన్ఫోర్స్మెంట్ తాసిల్దారు తిమ్మారెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు నాయక్, మండలంలోని అందరు డీలర్లు పాల్గొన్నారు.

## రోడ్డుపైన అడ్డంగా ఆటోలు నిలిపితే చర్యలు తప్పవు

**బద్వేలు అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం మున్సిపాలిటీ పరిధి నాలుగు రోడ్ల సర్కిల్లో అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐ సత్యనారాయణ పలువురు ఆటో వారికి రోడ్డు ప్రమాదాల నివారణ మరియు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ నిలిపి ప్యాసింజర్ వెక్కించుకోకూడదని మరియు డ్రైవింగ్ లైసెన్స్ లాంటి వాటిపై పోలీస్ చట్టాల పైన పలువురికి అవగాహన కల్పించారు, ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు కూడా పోలీస్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఆటోకు సంబంధించిన పలు రకాల రికార్డును ఎప్పటికప్పుడు సరి చుసుకుంటూ ఉండాలన్నారు, ప్యాసింజర్స్ ఎక్కేటప్పుడు దించేటప్పుడు గమనించుకుంటూ నెమ్మదిగా ఆటోలు నడుపుతూ ప్యాసింజర్ ని సురక్షితంగా గమ్యం చేర్చే విధంగా బాధ్యతను తీసుకోవాలన్నారు, ఆటో నడిపేటప్పుడు మద్యం సేవించి గాని మొబైల్ మాట్లాడుతా గాని నడపడం వలన అనేక ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ఆటో తోలే ప్రతి ఒక్కరు పోలీసు నిబంధనలు పాటిస్తూ ఉండాలని అనంతరం ఆటో వారికి పలు రకాల సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మనోహర్ నాయక్, శ్రీనివాసులు, ప్రసాద్,చక్రి,హోంగార్డులు ప్రకాష్, గురవయ్య తో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జల వనరులపై అవగాహన సదస్సు

**సుండుపల్లె, మార్చి 22, ప్రభాతవార్త:**

జలవనులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని నాబార్డ్ మాతోట ప్రాజెక్ట్ సివిల్ ఇంజనీర్ నరసింహులు తెలిపారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా సుండుపల్లె గ్రామ పంచాయతీ ఎగువ బిడికి గ్రామంలో ఆర్ హెచ్ జి బి ఎం ఎస్ ఎస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా భవిష్యత్తు తరాలకు మంచి నీటి నాణ్యత మరియు పరిమాణాన్ని మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. మంచినీటి ప్రాముఖ్యత మరియు మంచినీటి వనరుల స్థిరమైన నిర్వహణ గురించి తెలియజేశారు. అనంతరం గిరిజనులకు కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొలిమిట్ట బిడికి రైతులు, వానరాచపల్లి బిడికి రైతులు, ఉప్పరపల్లి ఎస్ టి కాలనీ రైతులు మరియు వైయస్సార్సీపి ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్ర నాయక్ ,మా తోట ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాబు, నా బార్డ్ సంస్థ ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

**పీలేరు మార్చి 22 ప్రభాతవార్త :**

ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కడప రోడ్డు మార్గంలోని బోడుమల్లి వారి పల్లి గ్రామంలో విద్యుత్తు ఉండదని విద్యుత్తు రూరల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ ఉండదని గ్రామస్తులకు తెలియజేయడమైనది. మరమ్మతులు పూర్తయిన తర్వాత యధావిధిగా పునరుద్ధరిస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## అనాథ వృద్ధునికి అంత్యక్రియలు

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**

దహన సంస్కారాలు నిర్వహిస్తున్న దృశ్యం

మానవత్వాన్ని పరిమళింప చేసేలా అనాథ వృద్ధునికి హెల్పింగ్ మైండ్ సంస్థ సభ్యులు శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఎవరూ లేనివారికి మేమున్నామంటూ సొంత ఖర్చులు భరిస్తూ సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న హెల్పింగ్‌మైండ్స్ అనాథ వృద్ధునికి అంత్యక్రియలు నిర్వహించారు. బి.కొత్తకోట మండలం కాండ్లమడుగు క్రాస్ వద్ద అనాథ వృద్ధున్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్ళిపోయింది. వృద్ధుడు మృతి చెందడంతో బి.కొత్తకోట పోలీసులు మృతదేహాన్ని మదనపల్లె బోధన ఆసుపత్రి మార్చురీలో ఉంచారు. అతనికి సంబంధించిన వారు ఎవరూ రాకపోవడంతో హెల్పింగ్‌మైండ్స్ బృందానికి సమాచారం అందించారు. దీంతో ఆసంస్థ సభ్యులు ముందుకొచ్చి దహన సంస్కారాలు హిందు సాంప్రదాయ ప్రకారం శ్మశాన వాటికలో బి.కొత్తకోట పోలీసులు, సంస్థ సభ్యులు కలసి అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట పోలీస్ సిబ్బంది రామాంజులు, యుగంధర్, హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు జాఫర్, కిరణ్, చైతు, సాంబలు పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘించిన కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్**

**మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :**

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులను నిర్వహిస్తున్న కార్పోరేట్, ప్రైవేటు జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎస్ఐ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని శనివారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అఫ్రీద్, జిల్లా కమిటీ సభ్యులు జయబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు, జూనియర్ విద్యార్థులకు సెకండ్ ఇయర్ సిలబస్‌ల పేరుతో విద్యార్థులను తరగతులు నిర్వహించడం వంటి పనులుచేపడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి కళాశాలలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జయబాబు, సమీర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జలవనరుల దినోత్సవం

**నిమ్మనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త:**

ప్రపంచ జలవనరుల దినోత్సవం సందర్భంగా జలవనరులశాఖ పెంపొందించేందుకు మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలో 25నీటికుంటలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపిఓ రమేష్ తెలిపారు. శనివారం మండలంలో ప్రతి గ్రామ పంచాయితీలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మదనపల్లె నియోజకవర్గ జనసేన నాయకులు తొట కళ్యాణ్, మండల జనసేన అధ్యక్షులు ప్రదీప్,సర్పంచ్ మల్లప్ప, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ఒకరికి గాయాలు

**కురబలకోట, మార్చి 22 ప్రభాతవార్త :**

గాయాలకు గురైన క్రిష్ణయ్య

కురబలకోట మండలం అంగళ్ళులో శనివారం ఉదయం గ్యాస్ సిలిండర్ పేలింది. టి దుకాణ దారుడుక్రిష్ణయ్య(57) దుకాణాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఉదయాన్నే తలుపులు తెరిచి గ్యాస్ సిలిండర్ వెలిగిస్తుండగా ప్రమాదం జరిగింది. గ్యాస్ సిలిండర్ పేలుడు దాటికి క్రిష్ణయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. టి.దుకాణం చిదిలిమైంది. దుకాణంలోని ఫ్రిజ్, ఇతర పర్నీచర్ పేలుడు దాటికి రోడ్డుపైకి వచ్చిపడ్డాయి. చుట్టుపక్కల ప్రజలు భయబ్రాంతులకు గురయ్యారు. మంటలను చుట్టుపక్కల వారు నీరుచల్లి ఆర్పారు. ముదివేడు పోలీసులు, మదనపల్లె అగ్నిమాపక అధికారులు సహాయకచర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో రెండులక్షల వరకు ఆస్థినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. గ్యాస్ సిలిండర్ అగ్నిప్రమాదాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అగ్నిమాపక అధికారి శివన్న ప్రజలకు అవగాహన కల్పించారు.

## రూ .3లక్షల 55వేలు ఆదాయం

**పీలేరు, కె.వి.పల్లె, మార్చి, 22 ప్రభాతవార్త :**

వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

కె.వి.పల్లె మండలంలోని గర్నిమిట్ట గ్రామ పంచాయతకి రూ. 3లక్షలు 55వేలు వారపు సంత వేలం పాట ద్వారా ఆదాయం వచ్చినట్లు పంచాయతీ సర్పంచి రమణమ్మ తెలిపారు, శనివారం గర్నిమిట్ట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈవో పి ఆర్ డి లతీఫ్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించిన వారపు సంత వేలం పాటలు 7 మంది వేలంపాటలో పాల్గొనగా కూరగాయల వారపు సంత వేలం పాటు నిర్వహించారు. ఈ వేలంలో గర్నిమిట్ట కుచెందిన కె. చిన్న రెడ్డెప్ప 3 లక్షల 55 వేలు హెచ్చు పాట పొంది వారపు సంతను దక్కించుకున్నాడు.

## రైతులు ఫారం పాండ్లు ఏర్పాటు చేసుకోవాలి

**పీలేరు మార్చి 22 ప్రభాతవార్త :**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రైతులు తమ వ్యవసాయ పొలాల్లో ఫారం పాండ్లను ఏర్పాటు చేసుకోవాలని ఏపిఓ అశోక్ రెడ్డి తెలిపారు. శనివారం పీలేరు మండల పరిధిలోని గ్రామాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 42 ఫారం పాండ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ పీలేరు మండలంలో జూన్ నెల చివరి నాటికి 250 ఫారం పాండ్ల పనులు పూర్తి చేయాలాన్నది లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అందులో భాగంగా ఇప్పటి వరకు 162 పారం పాండ్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. కావున ప్రతి రైతు కూడా తన పొలంలో పారం పాండు పని చేసుకుని నీటి సంరక్షణకు బాధ్యత వహించడంతో పాటు ఉపాధి పని ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఏపిఓ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓతోపాటు సిబ్బంది, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

ఫారం పాండ్ పనులను పరిశీలిస్తున్న ఏపిఓ అశోక్

## ఫారం పనులను సద్వినియోగం చేసుకోవాలి

**కలికిరి, మార్చి 22, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం జాతీయ ఉపాధి హామీ పథకంలో మంజూరు చేసిన పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అన్నారు. శనివారం మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్, ఎంపీడీవో భానుమూర్తిరావులు ఫారం పండ్స్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రైతులు, కూలీలు ఫారం పండ్స్ పనులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే కలికిరి పంచాయతీలో ఫారంపండ్స్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవాజ్ బాషా, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ రవీంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, జయచంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

**కడప లీగల్, మార్చి 22, ప్రభాతవార్త:**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌లు న్యాయ సేవా సదన్ కడప నందు ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 22న ప్రపంచ జల దినోత్సవంగా నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి తీర్మానించిందన్నారు. ఈ ఏడాది ఎవరినీ వదిలిపెట్టను నినాదాన్ని ఐరాస ప్రకటించిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 2030 నాటికి ప్రతి ఒక్కరికి పరిశుభ్రమైన నీటిని అందజేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 2025లో ప్రపంచ నీటి దినోత్సవ ప్రచార థీమ్ హిమానీనద సంరక్షణ. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, ప్రవీణ్‌కుమార్, పారా లీగల్ వాలంటరీలు, న్యాయవాదులు, ప్రజలు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటరీలకు ట్రైనింగ్ ప్రోగ్రాం

**కడప లీగల్, మార్చి 22, ప్రభాతవార్త:**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌లు కడప పారా లీగల్ వాలంటరీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారా లీగల్ వాలంటరీల పాత్ర, డ్రెస్ కోడ్, ప్రవర్తన మరియు నీతి ప్రమాణాలు మరియు లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, రాజ్యాంగం ప్రవేశిక ప్రాథమిక హక్కులు ఆర్టికల్స్ 14, 15, 16, 19, 21, 22 మరియు ప్రాథమిక విధులు, కుటుంబ చట్టాలు పీఎన్‌డీటీటీ చట్టం డీవీసీ చట్టం, జువైనల్ జస్టీస్ చట్టం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పాత్ర జూనియర్ జస్టీస్ బోర్డు పాత్ర చట్టంతో పిల్లల సంఘర్షణ, మహిళలపై నేరాలు, పారా లీగల్ వాలంటరీల విధులు, లీగల్ ఎయిడ్ క్లినిక్ విధులు తదితర వాటిని వివరించారు. 15100, 1098, 14456 నెంబర్ల ఉపపయోగం వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ న్యాయమూర్తులు అయిన పులివెందుల జూనియర్ సివిల్ జడ్జీ ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ప్రొద్దుటూరు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ సురేంద్రనాథ్‌రెడ్డి, రైల్వేకోడూరు జూనియర్ సివిల్ జడ్జీ తేజసాయిలు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్‌కౌన్సిల్ హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ మనోహర్, ప్రవీణ్‌కుమార్, పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.

## బెట్టింగ్స్‌కు పాల్పడితే చర్యలు తప్పవు

**వాల్మీకిపురం, మార్చి 22 ప్రభాతవార్త :**

క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో కొందరు బెట్టింగ్స్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం వచ్చిందని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వాల్మీకిపురం సీఐ ప్రసాద్ బాబు హెచ్చరించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ బెట్టింగ్స్ వేసి అప్పుల పాలు కావడంతో వారినే నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు. బెట్టింగ్స్‌కు పాల్పడే వ్యక్తులు ముందుగా వారి కుటుంబాన్ని గుర్తు చేసుకొని, బెట్టింగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. మ్యాచ్‌లు చూసి ఆనందపడాలే గానీ బెట్టింగ్స్ వేసి పట్టుబడితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు చంద్రశేఖర్, శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ బి పడాయి బి

**పెండ్లిమర్రి, మార్చి 22, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పోషణ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం నందిమండలం హైస్కూల్లో 3వ రోజు శనివారం శిక్షణ కార్యక్రమం జరిగింది ఇందులో భాగంగా దివ్యాంగుల పిల్లల గురించి వారిని గుర్తించడం వారికి స్క్రీనింగ్ చేయడం రెఫర్ చేయడం గురించి ఎంపీహెచ్ఈవో వీఎస్ రాంప్రతాప్ మరియు జి.మార్తమ్మ పీహెచ్ఎన్ మంరియు సుబ్బరామయ్య లు తెలిపారు. అంగన్‌వాడీ ప్రొటోకాల్ గృహ సందర్శనలు సంరక్షకుల శిక్షణ గురించి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పెండ్లిమర్రి మండలం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.షంషాద్, ఎం.భాగ్యలత, బి.కల్పన, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తులు వారికి సబ్సిడీపై రుణాలు

**రైల్వే కోడూరు మార్చి 22 ప్రభాతవార్త....**

ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ నాగార్జున రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చేతి వృత్తులు చేసే వారికి పనిముట్లు కొరకు ప్రతి ఒక్కరికీ లక్ష రూపాయలు చేసే విలువ గల పరికరాలను అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైల్వే కోడూరు ఎంపిడిఓ నాగార్జున రావు తెలియజేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో బీసీ చేతి వృత్తులు లబ్ధి దారులతో సమావేశం నిర్వహించారు ఈ అవకాశాన్ని బీసీలందరూ సద్వినియోగం చేసుకోవాలని నాగార్జున రావు కోరారు.

## రహదారి నిబంధనలు, సైబర్ నేరాలపైన యువత అవగాహన కల్గి ఉండాలి - ఎస్ఐ

**రాజుపాళెం,మార్చి22,ప్రభాతవార్త.**

మండల పరిధిలోని యువకులు ముఖ్యంగా వాహనాలు నడుపుతున్న సమయంలో రహదారి నిబంధనలు పాటించాలి,సైబర్‌నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ కత్తి వెంకటరమణ శనివారం పోలీసు స్టేషన్ ఎదుట వాహనదారులకు,యువకులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించి తగుసూచనలు సలహాలు ఇచ్చారు.గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలకు ప్పాడినా,అసభ్యప్రవర్తనతో ఇతరులకు భంగం వాటిళ్ళినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని అటువంటి వారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన తెలిపారు.

## దరఖాస్తులు ఆహ్వానం.

**కలకడ మార్చి 22 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కలకడ కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో చేరు విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనిత పేర్కొన్నారు. మండలంలో 5వ తరగతి వరకు చదివి ఆరవ తరగతిలో చేరువారు, ఖాళీ సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## లారీలు ఢీకొని ఇరువురికి గాయాలు

**బద్వేలు రూరల్ ,మార్చి 22 ప్రభాతవార్త**

కడప జిల్లా బద్వేల్ పరిధిలోని ఎన్ హెచ్67 రోడ్డు తొట్టిగారిపల్లె భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన రాయచోటికి చెందిన జనార్దన్ రెడ్డి , మదనపల్లెకు కి ఇందిరా పి.బక్షు లు గాయపడ్డారు. వీరిని 108 ద్వారా బద్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఒకరిని రిమ్స్ తరలించారు. అనంతరం జనార్దన్ రెడ్డిని ప్రవేట్ అంబులెన్స్ లో తరలించారు.

ఈతకెళ్లి యువకుడు మృతి.

కలకడ మార్చి 22 ప్రభాతవార్త : ఈతకెళ్లిన యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది.మండలంలోని బాలయ్య గారి పల్లి పంచాయతీ సత్యవతి నది అనుసంధానంగా ఉన్న జరిలో, అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం గుట్టపల్లి సమీపంలో ఉన్న మాదిగి పల్లికి చెందిన అనిల్ కుమార్ తమ గ్రామానికి చెందిన మరి కొంతమందితో జరిలో ఈత ఆడడానికి వెళ్లినట్లు సమాచారం.ఈత ఆడుతున్న క్రమంలో అనిల్ ఊపిరాడక నీళ్లలో మునిగి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.ఈ నేపథ్యంలో మృతిని తల్లిదండ్రులు బంధువులు అనిల్ కుమార్ ను స్థానిక గుట్టపల్లికి తీసుకెళ్లి సంబేపల్లిలో రిపోర్టు ఇవ్వడానికి వెళ్లగా సంబేపల్లి పోలీసులు సంఘటన స్థలం కలకడ మండలంలో ఉన్నందువల్ల కలకడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయమనడంతో వెంటనే మృతుడు అనిల్ మృతదేహాన్ని కలకడకు తీసుకువచ్చి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాల్ని పాటించాలి

**బ్రహ్మం గారి మఠం, మార్చి 22, ప్రభాతవార్త**

మండల కేంద్రం లో వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలని ట్రాఫిక్ ఆంక్షల ను పాటించాలని సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ రూరల్ సిఐ శివశంకర్ సూచనల మేరకు శనివారం సాయంత్రం స్థానిక ఐదు రోడ్ల కూడలి నందు బ్రహ్మం గారిమఠం మండలంలోని వాహనదారులకు రోడ్డు భద్రత,ట్రాఫిక్ రూల్స్ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి డ్రైవర్ నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అది చట్టపరమైన నేరమని, వాహనం నడిపే ప్రతి వాహనదారుడు లైసెన్సును కలిగి ఉండాలని వాహనం నడిపే సమయంలో సీటు బెల్టును పెట్టుకొని వాహనాలను నడపాలని రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని అలాగే టూ వీలర్ వాహనాలు నడిపే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించి వాహనాలను నడపాలని ఎవరు కూడా రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ వాహనాలను నడిపి సురక్షితంగా గమ్యస్థ

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషణతో కూడిన విధ్యనందించాలి

**మైదుకూరు, మార్చి 22, ప్రభాతవార్త:**

పట్టణంలో ఎంపీడీవో ఆఫీస్ నందు పోషణ్ భీ పడాయి భీ అంగన్వాడి సెంటర్ల మూడు రోజుల శిక్షణ విజయవంతంగా ముగిసింది.06 సంవత్సరాల పిల్లలకు ఏ విధంగా విద్యను మరియు పోషణలను అందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆధార్ మరియు నవ చేతన ద్వారా పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు, కుటుంబం మరియు సమానం ఏ విధంగా తోడ్పాటు అందించాలి. వంటి పలు అంశాలు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఐ సి డి ఎస్, సిడిపిఓ, శ్రీదేవి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణను ప్రతి ఒక్కరు అమలుపరిచి అంగన్వాడీలను అభ్యాస కేంద్రాలుగా మార్చాలని కోరారు.

**పోషణ్ భీ, పడాయి భీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం :**

చిన్నారులకు సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు ప్రాథమిక విద్యను కూడా నేర్పే కేంద్రాలుగా అంగన్వాడీ సెంటర్లను తీర్చిదిద్దడమే పోషణ్ భీ, పడాయి భీ కార్యక్రమం. అంతేకాకుండా అంగన్వాడీలకు ఈ నెల 20 నుంచి 22 వరకు బాలికల విద్య, ఆరోగ్యం ప్రాముఖ్యత, అంగన్వాడీ కేంద్రాల్లో చేయాల్సిన కార్యక్రమాలపై, బాలిక విద్య, ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన, పోషణ్ భీ, పడాయి భీ అనేది బాల్య సంరక్షణ, విద్యపై దృష్టి సారించే ఒక కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం దీనిని రాష్ట్రాలలో అంగన్వాడి సెంటర్లలో అమలు చేసే విధంగా కార్యకర్తలకు శిక్షిణా ఇస్తున్నామన్నారు. ప్రతి చిన్నారికి ప్రతిరోజూ కనీసం రెండు గంటల అధికనాణ్యత గల ప్రీస్కూల్ బోధన అందించడం,బాల్య సంరక్షణ, విద్యపై దృష్టి సారించడం ద్వారా పిల్లల భవిష్యత్తుకు ఒక మంచి పునాది వేయడానికి సహాయపడుతుంది. అంగన్వాడీ కేంద్రాలలో శిశువులకు ప్రాథమిక విద్య మాతృభాషలో బోధించేలా దృశ్య, శ్రవణ విధానంలో జరిగే ఈ మూడు రోజుల శిక్షణ తరగతులను కార్యకర్తలు నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మూడేళ్ల పిల్లల నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాలి.పిల్లలకు విద్యతో పాటు ఆట, పాటలు కూడా నేర్పించాలని సూచించారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి మూడేళ్ల వరకు సమగ్ర అభివృద్ధి చెందాలంటే, ఏం చేయాలి, ఏ డెవలప్మెంట్ అంశాలు సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తాయన్న అంశాలు ఉన్నాయి.మూడేళ్ల నుంచి ఆరేళ్ల వరకు పిల్లల సమగ్ర అభివృద్ధికి చేయాల్సిన అంశాలపై శిక్షణ, శిక్షణలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు, శిక్షణ అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని, క్షేత్రస్థాయిలో వీటిని ఇంప్లిమెంటేషన్ చేసి పిల్లల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలి. ఈ కార్యక్రమంలో ఫెసిలిటేటర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జె. ప్రశాంతి, జె. శ్రీదేవి, కె.ఓబులమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక లోడు వాహనాలపై చర్యలు తీసుకోవాలి

**యర్రగుంట్ల మార్చి 22 ప్రభాతవార్త**

ఎంవీ రమణారెడ్డి ధర్మల్ కర్మాగారం నుంచి వెలువడే ఫ్లయాస్ రవాణా చేసే వాహనాల వల్ల చుట్టుపక్కన గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నాయని శనివారం కలమల్ల ఎస్సై తిమోతికి వినతి పత్రం ఇచ్చారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుండి వెలువడే బూడిదను అధిక లోడుతో రవాణా చేయుచున్న వాహనములు బూడిదను, సిమెంట్, బ్రిక్స్ నేషనల్ హైవే పనుల కొరకు బూడిదను రవాణా చేస్తూ వాహనముల యాజమానులు జీవనం సాగిస్తున్నారు. దాని ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయి. వారి లాభాల పెరుగుదల కొరకు పరిసర ప్రాంతాల ప్రజలు, కల్లమల్ల, మేకల బాలాయపల్లె, గోపులాపురం, చిన్నదండలూరు, ఇండ్ల సిద్ధయపల్లె, సున్న పురాళ్లపల్లె, మాలేపాడు, వెంకటాపురం, పోట్లదుర్తి, చిలంకూరు ప్రజల ప్రాణాల్ని కాలుష్యానికి గురిచేస్తూ వెళుతున్నాయి. కలమల్ల ఎస్సై తిమోతి స్పందిస్తూ బూడిద రవాణా వాహనముల యజమానులు మరియు డ్రైవర్లు అందరితో త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసి సమస్యల్ని నివారించేందుకు తగు చర్యలు తీసుకోనీ సమస్య పరిష్కారం చేస్తానని కలముల్ల ప్రజలకి తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు పని కల్పించండి

**యర్రగుంట్ల మార్చి 22 ప్రభాతవార్త**

ఆర్టిపిపిలో గత కొన్ని సంవత్సరాల నుండి కోల్ ప్లాంట్ 600 మెగా వాట్ల నందు అతి తక్కువ జీతాలు తీసుకుంటూ, అధికారులు, చెప్పిన పనిని సక్రమంగా చేస్తూ వచ్చే అరకొర జీతాలతో జీవనం గడుపుతున్నారు. వారందరిని ఈనెల 15వ తారీకు నుండి మనిషి పని దినాలు అయిపోయినాయి అని అగ్రిమెంట్ టైం అయిపోయినది అని అందువలన ఆ కాంట్రాక్టర్ (వశిష్ట కంపెనీ) విధులకు రానివ్వకుండా వారిని ప్రతిరోజు మానసిక వేదనకు గురి చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను విధులలో కంటిన్యూగా కొనసాగించాలని అలాగే వారికి జీవో నెంబర్ 11 ప్రకారం జీతాలు, భద్రత, నగదుతో కూడుకున్న సెలవులను, ఈయల్ మరియు 26 రోజుల పని దినాలు ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నా శివయ్య ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, వి సాంబశివారెడ్డి రీజినల్ సెక్రటరీ, జెన్కో కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నారు బోయిన రాము, జెన్కో ప్రెసిడెంట్ దంతం దస్తగిరి మరియు కార్మికులు కుమార్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

**మదనపల్లె క్రైమ్ మార్చి 22 ప్రభాతవార్త.**

మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన శనివారం మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మదనపల్లి రూరల్ మండలం వలస పల్లె పంచాయితీ దిగువ కృష్ణాపురానికి చెందిన గణేష్ బాబు భార్య లత(38) కూలీగా పనిచేస్తుంది. భర్త టెంపో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇద్దరు కుమార్తెలు ఉండగా వారిలో పెద్ద కుమార్తెకు రెండేళ్ల క్రితం పెళ్లి చేశారు. రెండో కుమార్తె డిగ్రీ చదువుతోంది. కుటుంబం సమస్యలతో దంపతులిద్దరూ ఘర్షణ పడ్డారు. దీంతో క్షణికా వేశానికిలోనైన లత ఇంట్లో కమ్మికి చీరతో ఉరివేసుకుంది. సమాచారం అందుకున్న మదనపల్లె తాలూకా పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు అనంతరం పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి హామీ పథకం ఏపీవో బదిలీ

**కలికిరి, మార్చి 22, ప్రభాతవార్త:**

కలికిరి మండలం ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న ఏపీవోగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేశారు. ఆవమె స్థానంలో ములకల చెరువు ఏపీవో మంజులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా కలికిరి మండలంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మనోహర్‌ను వాల్మీకిపురం టెక్నికల్ అసిస్టెంట్‌గా, కలికిరి టెక్నికల్ అసిస్టెంట్ బొజ్జమ్మను నిమ్మనపల్లెకు, కంప్యూటర్ ఆపరేటర్ ప్రమీలను పీలేరు మండలానికి బదిలీ చేయడం జరిగింది. కంప్యూటర్ ఆపరేటర్ యోగశ్రీని ములకల చెరువుకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## ఉద్యోగుల బకాయిలు చెల్లింపుపై హర్షం

**కడప కార్పొరేషన్ మార్చి 22 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.11 వందల కోట్ల లను జనవరిలో చెల్లించార, రూ.6200 కోట్లల బకాయిలు జి పి ఎఫ్, ఏపీ జి యల్ ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చిందని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. బకాయులు విడుదలకు ఏపీ యన్ జి జి వో రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్ కృషి చేశారని చెప్పారు. గత ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యయలకు, పెన్షనర్లకు దాదాపు రూ.25 వేల కోట్లు బకాయలు ఉండడంతో, కూటమి ప్రభుత్వం దశలవారిగా ఇస్తుందన్నారు. ఉద్యోగులకు ఐ ఆర్ 29 శాతం, డి ఏ బకాయులు విడుదల చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు శ్రీనివాసులు, నిత్యపూజయ్య, సిటీ నాయకులు నాగార్జున, శ్రీనివాసన్, పద్మనాభం, రాయచోటి తాలూకా నాయకులు డి వెంకటేశ్వర్ రెడ్డి, సి శ్రీనివాసులు, ఆర్ జయచంద్ర, బి.దేవేంద్ర,పి.రాజ పాల్గొన్నారు.

## పిడుగు పడి కాలిపోతున్న కొబ్బరి చెట్టు

**రామసముద్రం మార్చి22 ప్రభాతవార్త**

మండలంలో తేలిక పాటి వర్షం కురిసింది. అలాగే మేజర్ పంచాయతీ చెంబకూరు సమీపంలో కొబ్బరి చెట్టుపై శనివారం పిడుగు పడింది . ఈదురు గాలులతో కూడిన వర్షం పడడమే కాకుండా భారీ ఉరుములు మెరుపులు సంభవించింది, రైతు గాండ్ల శంకర పొలంలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. పిడుగు పడడంతో కొబ్బరి చెట్టు పూర్తిగా కాలిపోయింది. కాగా సమీపంలో జన సంచారం లేకపోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం లేదని గ్రామస్తులు, పోలీసులు ఊపిరి పిల్చుకున్నారు.

## కూలికి వెళ్లి రైతు ఆకస్మిక మృతి

**తంబళ్లపల్లె మార్చి 22 ప్రభాతవార్త ః**

సిద్ధారెడ్డి ఫైల్ (ఫోటో)

దినసరి వలస కూలీలకు వెళ్లి ప్రమాదంలో మృత్యువాత పడిన ఓ రైతు దీనగాథ. తంబళ్లపల్లి మండలం గుండ్లపల్లి పంచాయతీ చెట్లవారిపల్లి కు చెందిన మాచిరెడ్డిగారి సిద్ధారెడ్డి (55) జీవనోపాధి కోసం టమోటా కర్రలు నాటే పనికి వెళుతుండగా పనికి వారం రోజులు క్రితం వెళ్ళాడు. అక్కడ టమోటా కర్రలు తరలించే క్రమంలో ఆ కర్రలు మొత్తం సిద్ధారెడ్డి మీద పడి కర్రలు తలలో దిగడం తోపాటు అపస్మారక స్థితికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సిద్ధారెడ్డిని మదనపల్లె ఆసుపత్రికి తరలించగా పరిస్థితి చేయి దాటిందని వెంటనే బెంగళూరు వెళ్లాలని సూచించారు. శనివారం తెల్లారి జామున పరిస్థితి విషమించి సిద్ధారెడ్డి ఆసుపత్రిలో కన్నుమూశాడు.

## ఐపీ ఎల్ క్రికెట్ బెట్టింగ్ జోలికి వెళ్ళకండి

**రామసముద్రం మార్చి 22 ప్రభాతవార్త**

ఎక్కువ సంపాదన కోసం యువత ఆన్ లైన్ గేమ్, క్రికెట్ బెట్టింగ్ లాంటి వక్ర మార్గాలను ఎంచుకోరాదని ఎస్సై రవికుమార్ శనివారం విలేకురల సమావేశంలో మాట్లాడుతూ ఐపీఎల్ క్రికెట్ ప్రారంభం అవుతున్న సందర్భంగా క్రికెట్ బెట్టింగ్ ల జోలికి వెళ్ళకుండా ఉండాలన్నారు. తల్లి దండ్రులే పిల్లలు పై ఓ కన్నేసి ఉంచాలి. బెట్టింగ్ నిర్వహించడంతో పాటు ఆడడం పై ప్రత్యేక నిఘా పెట్టాం. క్రికెట్ బెట్టింగ్ పాల్పడి పట్టు బడితే కఠిన శిక్షలు తప్పవు ఎంతటి వారినైనా ఉపేక్షించమని ఎస్సై హెచ్చరించారు.ఈ సమావేశం లో ఎస్సై జి. రవికుమార్, ఏ ఎస్ ఐ. హిమాచలపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ద్వారా నగదు రికవరీ

**రాయచోటి మార్చి 22 ప్రభాతవార్త**

ఒక మహిళ శనివారం ఆసుపత్రిలో తన పర్సు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్కు రాగా సదరు సంఘటనపై రాయచోటి పోలీసు (సురేంద్ర హోం గార్డు)వారు సీసీ కెమెరాలు అన్నీ కూడా క్షుణ్ణంగా పరిశీలించి ఆమెపోగొట్టుకున్నటువంటి నగదును ఆమెకు అప్ప చెప్పడం జరిగినది కావున ప్రజలందరికీ తెలియజేయడం ఏమనగా మీరు మీ మీ నివాస ప్రదేశాల్లో మరియు మీ ప్రదేశం లో సీసీ కెమెరాలు అమర్చుకున్నట్లు ఐతే అవి మీకు మరియు మీ చుట్టుపక్కల వారికి మీ చుట్టుపక్కల వారికి భద్రత కల్పిస్తాయి.

## నేడు నిరక్షరాస్యులుకు పరీక్షలు.

**తంబళ్లపల్లె మార్చి 22 ప్రభాతవార్త ః**

మండలంలో 21 పంచాయతీలలో నిరక్షరాస్యులైన వారికి పరీక్షలు నిర్వహించాలని సంఘమిత్రలకు ఏపీఎం గంగాధర్ సూచించారు. శనివారం వెలుగు కార్యాలయంలో సంఘమిత్రలు, వివో సభ్యులతో ఆయన సమీక్ష జరిగి మండలంలో వందశాతం అక్షరాస్యత సాధించాలని పిలుపునిచ్చారు. సంఘమిత్రలు చదువురాని వారికి అవగాహన కల్పించు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని వారిలో స్ఫూర్తి నింపి చదువు పట్ల ఆసక్తి కలిగేలా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం వంద శాతం లక్ష్యయ సాధనకు సంఘమిత్రలు సహకరించాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో మండల సమాఖ్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, సిసిలు రమణ, కత్తి నరసింహులు, ఆదిలక్ష్మి మండలంలోని సంఘమిత్రలు, వివో సభ్యులు పాల్గొన్నారు.

## సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలి

**లక్కిరెడ్డిపల్లి మార్చి 22, ప్రభాత వార్త**

శిక్షణను సద్వినియోగం చేసుకుని బోధనా సామ ర్థ్యాలను మెరుగు పరుచుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి అంగన్వాడీ కార్యకర్తలకు తెలిపారు. శనివారం స్థానిక ఉర్దూ పాఠశాలలో శిక్షణా తరగతులను పోషనాభి పడ్డాయి బి శిక్షణ అంగన్వాడీ టీచర్ల శిక్షణా తరగతులను పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ సుశిక్షితులైన టీచర్ల ద్వారా అంగన్వాడీ కేంద్రాలను అభ్యాస కేంద్రాలుగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శిక్షణ నిర్వహిస్తున్నాయన్నారుఅంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించి వారికి చదువుపై ఇష్టం పెరిగేలా చేయడమే శిక్షణ లక్ష్యమన్నారు. శిక్షణలో నేర్చుతున్న అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం, ఆకళింపు చేసుకుని తమ కేంద్రాల్లో అమలు చేయాలని ఆమె ఆదేశించారు. అనంతరం శిక్షణలో తెలుసుకున్న అంశాలపై పలువురు టీచర్లను అడిగి తెలుసుకున్నారు. సూపర్వైజర్లు దాది బి, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న సిడిపిఓ పద్మావతి

## హర్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాహీద్ దివాస్

**ప్రొద్దుటూరు మార్చి 22 ప్రభాతవార్త**

వికసిత ఫౌండేషన్ మరియు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో షాహీద్ దివాస్ సందర్భంగా భగత్ సింగ్, రాజగుర్, సుకుదేవ్‌ల వర్ధంతి సందర్భంగా శనివారం రాజంపేట స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1931లో భగత్ సింగ్ ,రాజగురు, సుగుదేవ్ బ్రిటిష్ అధికారుల చేతిలో మరణం పొందిన రోజు అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్యమైన రోజు ఎంతోమంది త్యాగమూర్తుల పుణ్యం వల్లనే పుణ్యభూమి జన్మభూమి కన్న భూమి స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. వ కృత్వ పోటీలు కాంపిటీషన్ నిర్వహించి విద్యార్థులకు మెడల్స్ ,సర్టిఫికెట్ అందించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సంతోష్ కుమార్ దేశ భవిష్యత్తు కోసం ఎంతోమంది స్వతంత్ర త్యాగమూర్తులు ప్రాణాలు అర్పించారన్నారు. విద్యార్థులు కూడా మంచి చదువులు చదివి అన్ని రంగాలలో అత్యున్నత స్థాయికి రావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి ప్రిన్సిపాల్ జయరాంరెడ్డి, కె.వి రమణయ్య, పి నాగరాజు, పి సంతోష్ కుమార్, షఫీఉల్లా భాష, ఎం వెంకటసౌజన్య, నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది సుబ్బయ్య ,రవి, రజియా విద్యార్థులు పాల్గొన్నారు.

## బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**లక్కిరెడ్డిపల్లె మార్చి 22, ప్రభాతవార్త**

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని యస్ఐ రవీంద్రబాబు హెచ్చరించారు. శనివారం నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల బెట్టింగ్ లపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని యస్ఐ తెలిపారు. ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు చేపడతామని హెచ్చరించారు. తమ పిల్లల ప్రవర్తనపై, తమ ఆర్థిక లావాదేవీలపై పెద్దలు గమనించాలని సూచించారు.

## కేజీబీవీలో దరఖాస్తుల ఆహ్వానం

**సిద్దవటం, మార్చి 22, ప్రభాతవార్త:**

జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో అర్హులైన విద్యార్థుల ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి వీరేంద్ర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా సమగ్ర శిక్షా ప్రాజెక్టు అధికారి నిత్యానందరాజు ఆదేశాల మేరకు కేజీబీవీ లలో 6 నుంచి ఇంటర్ వరకు చదివేందుకు అర్హులైన బాలికలు ఈనెల 22 నుంచి ఏప్రిల్ 12వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వంద శాతం సీట్ల భర్తీ కోసం ఎంఈవోలు, పాఠశాల హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు సమిష్టి కృషి చేయాలని సూచించారు.

## పరిహారం చెల్లింపు అంశాలపై సమావేశం

**కడప లీగల్, మార్చి 22, ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌లు కడప కోర్టు కాంపౌండ్‌లో గల న్యాయ సేవాసదన్ నందు హిట్ అండ్ రన్ కేసులో పరిహారం చెల్లింపు మొదలగు అంశాలపై డిస్ట్రిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప డిస్టిక్ రెవెన్యూ అధికారి, కడప రెవెన్యూ డివిజనల్ అధికారి, రాయచోటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితేచర్యలు తప్పవు: ఎస్ఐ

**గాలివీడు, మార్చి 22(ప్రభాతవార్త):**

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ రామకృష్ణ హెచ్చరించారు. ఐపీఎల్ క్రికెట్ లీగ్ ప్రారంభమైన దృష్ట్యా బెట్టింగ్‌లపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. మండలపరిధిలోని గ్రామాల్లో క్రికెట్ బెట్టింగుల వ్యవహారాలను పసిగట్టేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించినట్లు స్పష్టం చేశారు. బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠినచర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రత్యేక బృందంతో పాటు తాను తన సిబ్బంది కూడా నిరంతరం కేఫ్, టీ పాయింట్లు హోటళ్లలో కూడా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారి కోసం పరిశీలిస్తామన్నారు. తమ పిల్లల ప్రవర్తన, ఆర్థిక లావాదేవీలపై తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.

## రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే కేసులు

**గాలివీడు, మార్చి 22(ప్రభాతవార్త):**

రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పశువుల సంతమైదానంలో ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహనలో భాగంగా ట్రాఫిక్ నిబందనలు పాటించడం, రేడియం స్టిక్కర్లు వాడటం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వాడటంతో పాటు, పెద్ద శబ్దంతో పాటలు ప్లే చేసే ట్రాక్టర్ డ్రైవర్లను ఉపేక్షించేది లేదన్నారు. డ్రైవర్లు లైసెన్సులు కలిగి ఉండటంతో పాటు వాహన రికార్డులు కలిగి ఉండాలన్నారు. ట్రాలీలకు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను అతికించుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.

## మిట్స్ లో ఘనంగా జలవనరుల దినోత్సవం

**కురబలకోట మార్చి 22 ప్రభాతవార్త**

మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు యెన్.సి.సి విభాగము వారు ప్రపంచ జల దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల యెన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకునే ప్రపంచ జల దినోత్సవం, మంచినీటి ప్రాముఖ్యతను గుర్తించడానికి ఒక సందర్భం అని అన్నారు. ఈ దినం మనకు నీటి యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందని, రుతుపవనాల ప్రభావం తగ్గిపోవడం, భూగర్భ జలాలు ఎండిపోవడంతో నీటి సంక్షోభం ఏర్పడింది అని అన్నారు. ఇవన్నీ తెలిసినా ఈరోజు జరుగుతున్నధీ నీటిని వృధా చేస్తూ కలుషితం చేసి విషతుల్యంగా మార్చే స్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే, ఉన్న నీటిని వృధాగా నేల పాలు చేస్తున్నాం. నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేసి తాగడానికి వీల్లేని విధంగా తయారుచేస్తున్నాం అని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరికి వీటి పై అవగహన కల్పించాలని నీటిని కాపాడాలని, ప్రతి నీటి బొట్టూ విలువైందనే విషయాన్నీ తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో యెన్.సి.సి క్యాడెట్స్ పాల్గొన్నారు. సేవ్ వాటర్ పై క్యాడెట్స్ వేసిన చిత్ర లేఖనాలను కార్యక్రమం లో ప్రదర్శించారు.

## మహిళలపై దాడిచేసి గాయపరిచిన వ్యక్తి అరెస్ట్

**బద్వేలు, మార్చి 22 ప్రభాతవార్త**

ఈనెల 19వ తేదీ బద్వేలు పట్టణంలోని ఎగువ బ్రాహ్మణ వీధిలోని మహిళలపై దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. సదరు వ్యక్తి గురుతరుణ్‌గా గుర్తించి అతనిపై సిఐ రాజగోపాల్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు. కోర్టు నందు ముద్దాయికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు వారు తెలిపారు.

## ఎస్సీ హోదా కల్పించడంపై హర్షం

**కడప కార్పొరేషన్ మార్చి 22 ప్రభాతవార్త:**

బేడ బుడగజంగాలకు క్యాబినెట్‌లో ఎస్సీ హోదా కల్పించి ఆమోదించినందుకు బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దూపం రాజు, డి.శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. శనివారం కడపలో 48 డివిజన్ బుడగజంగం కాలనీలో సమావేశం నిర్వహించారు. అంతకుమునుపు సంబరాలు చేసుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు యం.యస్ రాజు, బేడ బుడగజంగం సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.కొండయ్య, జిల్లా అధ్యక్షులు దూపం రాజు, డి.శ్రీరాములు మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్లు అయినా ఎస్సీ సర్టిఫికెట్లు లేక బేడ బుడగ జంగం కులాల పిల్లలు విద్యకు దూరమవుతున్నారని బాధను వ్యక్తం చేశారు. ఎన్నో కష్టాలు ఎదుర్కున్నారని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కూటమి ప్రభుత్వం రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ నివేదిక ఆధారంగా వర్గీకరణ బిల్లులో

# ఏఐటిఎస్‌లో చట్టాలపై అవగాహన సదస్సు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో పిఓసిఎస్‌ఓ, ఐపిసి, బిఎన్ఎస్ చట్టాలపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. న్యాయప్రతిపత్తి, నైతికతపై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మార్గదర్శకత్వంలో, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, రాజంపేట ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. చట్టపరమైన అవగాహనను పెంపొందించడం, విద్యార్థులలో నైతిక విలువలు, బాధ్యతాయుత పౌరసత్వం గురించి బోధించడం ఈ సదస్సు యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యంగా నూతనంగా అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), పిఓసిఎస్‌ఓ చట్టం 2012 ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ)లోని ముఖ్యాంశాలను విద్యార్థులకు వివరించి, సమాజానికి న్యాయపరమైన అవగాహనతో కూడిన పౌరులుగా ఎదిగేలా ప్రేరణనిచ్చే కార్యక్రమంగా నిలిచింది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, రాజంపేట 3వ అదనపు జిల్లా జడ్జి ఎస్ ప్రవీణ్ కుమార్, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డేలు హాజరై తమ విలువైన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రసంగిస్తూ పిఓసిఎస్‌ఓ చట్టం2012 ముఖ్య ఉద్దేశం 18 ఏళ్ల లోపు పిల్లలను లైంగిక దాడులు, వేధింపులు, పోర్నోగ్రఫీ వంటి నేరాల నుండి రక్షించడమేనని వివరించారు. చట్టం ప్రకారం లైంగిక నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన శిక్షలు విధించబడతాయని, పిల్లల హక్కులను పరిరక్షించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కీలకపాత్ర పోషించాలన్నారు. చట్టపరమైన రక్షణతో పాటు పిల్లలకు మానసికంగా సహాయపడటంలో ప్రతిఒక్కరూ ముందుండాలని సూచించారు. రాజంపేట ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే ప్రసంగిస్తూ ఐపిసి, బిఎన్ఎస్ చట్టాల ప్రాధాన్యతను వివరించారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండటం, చట్టాన్ని గౌరవించటం ఎంత అవసరమో తెలియజేశారు. నేరాలు, అవినీతి వంటి అక్రమ చర్యల నుండి దూరంగా ఉండి, నైతిక విలువలతో కూడిన జీవితం గడపాలన్నారు. విద్యార్థులు చట్టాలను పాటిస్తూ, సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య విశ్వవిద్యాలయం వి.సి డా. ఈ. సాయిబాబారెడ్డి మాట్లాడుతూ. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, చట్టపరమైన బాధ్యతలపై ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. అనంతరం ఏఐటిఎస్ ప్రిన్సిపల్ డా.ఎస్.ఎమ్. వీ. నారాయణ, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ ఎం సుబ్బారావు, అన్ని శాఖల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నాటకీయ పరిణామాల మధ్య ఆగిపోయిన కౌన్సిల్ సమావేశం

మహా నేత వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసిపి కౌన్సిలర్ల నిరసన.. మున్సిపల్ కమిషనర్ ఆమెతో నిరసన విరమించిన వైసిపి కౌన్సిలర్లు

ప్రొద్దుటూరు, మార్చి 22 ప్రభాతవార్త

8 అంశాల అజెండాతో శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన జరగాల్సిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం పలు నాటకీయ పరిణామాల మధ్య జరగకుండా ఆగిపోయింది. వివరాల్లోకెళితే.... శనివారం ఉదయం 11 గంటలకు జరగాల్సిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కమిషనర్, మున్సిపల్ అధికారులు హాజరు కాని విషయంపై 12 గంటలకు ఛైర్మన్ సమావేశాన్ని అరగంట వాయిదా వేసి సభ నుండి మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, వైసీపీ కౌన్సిలర్లతో కలిస కౌన్సిల్ సమావేశ భవనం నుంచి బయటికి వచ్చి కార్యాలయంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార కోసం, ప్రొద్దుటూరు అభివృద్ధి ప్రణాళిక కోసం నిర్వహించే అధికారిక మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశానికి కమిషనర్ మరియు మునిసిపల్ అధికారులు హాజరు కాకపోవడం సరైన విధానం కాదన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అనారోగ్య కారణాలతో హాజరుకాని తరుణంలో ఎంతా లేదా ఆర్ఓ ఇంచార్జ్ గా సమావేశం నిర్వహించలేరా అని ప్రశ్నించారు. మధ్యాహ్నం కూడా కమిషనర్ మరియు అధికారులు రాకపోవటం తో మునిసిపల్ ఆవరణంలో మధ్యాహ్నం భోజనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కాగా సాయంత్రం మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున కార్యాలయానికి చేరుకొని తన అనారోగ్య కారణంగా మునిసిపల్ సమావేశానికి రాలేకపోయానని వివరించారు. ఈ కౌన్సిల్ సమావేశాన్ని యధావిధిగా ఎజెండా లో ఎలాంటి మార్పులు చేయకుండా సోమవారం సాయంత్రం 4.00 గంటలకు కౌన్సిల్ సమావేశాన్ని జరపాలని కోరిన వైయస్ఆర్సీపీ కౌన్సిలర్లు కమిషనర్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కమిషనర్ హామీతో వైసిపి కౌన్సిలర్లు నిరసన విరమించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు మాట్లాడుతూ కమిషనర్ అధికారపార్టికి అనుకూలంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. కాగా ఈ కౌన్సిల్ సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఇర్ఫాన్ బాష బాయ్ కాట్ చేసినట్లు ప్రకటించగా, టిడిపి నుండి ఏ ఒక్క కౌన్సిలర్ కూడా హాజరు కాకపోవడం విశేషం.

## నీటి ప్రాముఖ్యత గుర్తెరగాలి

పులివెందుల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కారు నీటి ప్రాముఖ్యతను గుర్తెరగాలని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మాధవ అన్నారు. పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో శనివారం ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ మనందరికి నీరు చాలా విలువైనదని తెలిపి, పర్యావరణం చక్కగా ఉండటానికి, వ్యవసాయానికి, పారిశ్రామిక కార్యకలాపాలకు, ఆహార ఉత్పత్తుల రంగానికి ఈ నీరు చాలా అవసరమన్నారు. మానవ ఆరోగ్యం, పారిశుధ్యానికి నీరు ఎంతో అవసరమని, నీటి వనరులను వృధా కాకుండా చూసుకోవాలని లేకపోతే నీరు ప్రాథమిక అవసరం అయినప్పటికీ భవిష్యత్తులో స్వచ్ఛమైన సురక్షితమైన నీరు సులువుగా దొరకటం ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ మనం ఉచితంగా సహజ సిద్ధంగా దొరికే నీటిని వృధా చేయటం ఆపాలని, మనమందరం నీటి పొదుపు అలవాట్లను అలవర్చుకోవాలని, దైనందిన జీవితంలో నీటిని వృధా కాకుండా చూసుకోవాలని తెలిపారు. కళాశాల విద్యార్థినులు సుప్రియ, జ్యోతిర్మయి, మహాలక్ష్మి, భవాని, సంయుక్త, దివ్య ఈ 2025వ సంవత్సరం ప్రపంచ నీటి దినోత్సవం థీమ్ గ్లేసియర్ పరిరక్షణ గురించి కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని సంరక్షించుకోవడం అనే అంశం మీద కార్యక్రమంలో అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత, శ్రీమతి అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి సుబ్బారెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫారం పాండ్ల తో రైతులకు ప్రయోజనం

భూమి పూజ చేస్తున్న ఎంపీడీవో, ఏపీవో.

చిట్వేలి, మార్చి 22, ప్రభాతవార్త:

వ్యవసాయ రైతులకు అధిక మేలు చేసే విధంగా ఫారం పాండ్ల(నీటి కుంట్ల) నిర్మాణాన్ని విస్తృతంగా చేపట్టనున్నట్లు ఎంపీడీవో మోహన్ తెలిపారు. శనివారం "ప్రపంచ జల దినోత్సవ"సందర్భంగా మండల పరిధిలో నీటి కుంట్ల నిర్మాణం పనులను గుర్తించారు. కె.కందుల వారి పల్లి పంచాయతీలో ఉపాధి ఏపీవో చంద్రకళతో కలిసి రైతు వెంకటలక్ష్మమ్మ పొలంలో పారం పాండ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఫారం పాండ్ పనులను చేపట్టిందన్నారు. తద్వారా నీటి నిలువలు పెరిగి నీటి ఎద్దడి లేకుండా సహాయపడుతుందన్నారు. ప్రతి గ్రామ పంచయతీకి 10 పారం పాండ్ లను కేటాయించే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే తీస్తాం..

సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం..

సంబేపల్లి మార్చి 22 ప్రభాతవార్త :

మండల పరిధిలో క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే తాటతీస్తామని సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ల పై జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు , డీఎస్పీ, మరియు సీఐ వరప్రసాద్,ఆదేశాల మేరకు ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లపై ప్రత్యేక నిఘా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు ముఖ్యంగా సంబేపల్లి , దేవపట్ల, శెట్టిపల్లి ,గుట్టపల్లి మోటకట్ల, దుద్యాల గ్రామాలలో క్రికెట్ బెట్టింగ్ల వ్యవహారాలను పసిగట్టేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించామని వారు అన్ని గ్రామాల బెట్టింగ్ వ్యవహారాలను గమనిస్తూ మా పోలీస్ సిబ్బంది నిరంతరం ఉంటారని తెలిపారు తల్లిదండ్రులు ముఖ్యంగా తమ పిల్లల ప్రవర్తన పై ఆర్థిక లావాదేవీల పై ప్రత్యేక నిగా ఉంచాలన్నారు క్రికెట్ బెట్టింగ్ల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయిఅని ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిగా ఉందన్నారు బెట్టింగులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## రోడ్డుపై ఉన్న తాత్కాలిక ఆక్రమాలను తొలగించండి

మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

బద్వేల్ అర్బన్ ,మార్చి 22, ప్రభాతవార్త

రోడ్డు మీదికి వచ్చే విధంగా తాత్కాలిక ఆక్రమణలు వుంటే తక్షణమే స్వచ్ఛంధ తాగించుకోవాలని పలువురు వ్యాపారులను ఉద్దేశించి మున్సిపల్ కమిషన్ నరసింహారెడ్డి పేర్కొన్నారు .శనివారం ఆయన పట్టణంలోని సిద్ధపటం రోడ్డులో గల వ్యాపారులతో మున్సిపాలిటీ కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు వారికి పలు సూచనలు ఇస్తూ పట్టణ సుందరీకరణలో భాగంగా షాప్ లకు ముందుభాగంలో డ్రమ్ములు ,పాత పట్టలు కట్టడం, తడికలు,పాత రేకులు ముందుకు పెట్టీ పట్టణ సుందరీకరణ దెబ్బ తీయరాదని, షాప్ ల ముందు తోపుడు బండ్లు పెట్టీ ట్రాఫిక్ కు అంతరాయం కలిగించరాదన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలలో భాగంగా షాపులకు ముందు భాగంలో రోడ్డుమీదికి వచ్చే విధంగా ప్రకటన బోర్డులు, షాప్ పేర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయరాదన్నారు. చెత్త ఎట్టి పరిస్థితుల్లో బయట వేయరాదని కేటాయించిన చెత్త సేకరణ వాహనాల్లోని వేయాలని సూచించారు. పట్టణ సుందరీకరణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.సింగల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని పురపాలక సంఘానికి చెందిన పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో కమిషనర్ తో పాటు పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిలో కూలీల సంఖ్యను పెంచాలి

దువ్వూరు, మార్చి 22, ప్రభాతవార్త:

మండలంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని రామాపురం గ్రామం వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ లక్ష్మీ నారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన కూలీలచే మాట్లాడుతూ వేసవిలో ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం 6గంటలకే పనికి రావాలని 11గంటల లోపల వెళ్లాలని సూచించారు. అలాగే కూలీల మస్టర్‌లను పరిశీలించారు. మస్టర్‌లో ఎటువంటి కొట్టివేతలు ఉండరాదన్నారు. చింతకుంట, మీర్చఖాన్ పల్లె గ్రామాలలో మంచినీటి సరఫరా వివిధ సమస్యలపై ప్రజలతో ఆరా తీశారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు. అలాగే చింతకుంట పంచాయతీలో పారిశుధ్య చర్యలు సక్రమంగా నిర్వహించాలని తడి, పొడి చెత్తలను వేరు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి హరికృష్ణ, సర్పంచ్ వీరారెడ్డి, ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్

దువ్వూరు, మార్చి 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పుల్లారెడ్డి పేటలో ఎస్సీ కాలనీ వద్ద 5మంది జూదరులను అరెస్ట్ చేసి, 1950 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించామని నగదుతో పాటు పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని పేర్కొన్నారు.

భూగర్భ జలాలు పెంపొందించేందుకు

## ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు తవ్వాలి

చిన్నమండెం, మార్చి 22 ప్రభాతవార్త :

భూగర్భ జలాలు పెంపొందించేందుకు ప్రతి ఇంటిముందు ఇంకుడు గుంతలు తవ్వి వర్షపు నీటిని భూమిలో ఇంకిపోయేటట్లు చూడాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాదరెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా చిన్నమండెం మండలం, కేశపురం గ్రామంలో చేపట్టిన సేద్యపు నీటి కుంటలు, ఫారం ఫాండ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నీటి వినియోగం పెరుగుతూ భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయన్నారు. ఈ సమస్యను నివారించేందుకు ప్రతి ఒక్కరూ సేద్యపు నీటి కుంటలు, ఫారం ఫాండ్స్ నిర్మించి భూగర్భ జలాలను పెంపొందించే కార్యక్రమాలను విరివిగా చేపట్టాలన్నారు. ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీరు వృధాగా పో

## టెంకాయ చెట్టు పై పిడుగు

ముద్దనూరు, మార్చి 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో చిలకల రాజా ఇంటి సమీపంలో ఉన్న టెంకాయ చెట్టుపై శనివారం అకాల వర్షంతో పాటు ఉరుములు రావడంతో పెద్ద శబ్దం వినిపించి పిడుగు పడి మంటలు వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. సమీపంలో ఎవరు లేక పోవడంతో పెద్ద పెను ప్రమాదమే తప్పిందని చుట్టుపక్కల నివాసమున్న వారు ఊపిరి పీల్చుకున్నారు.

## విద్యతోపాటు, నచ్చిన రంగాల్లో రాణించాలి

బహుమతులు అందుకున్న విద్యార్థులతో దాత తండ్రి, ఉపాధ్యాయులు

పీలేరు మార్చి 22 ప్రభాతవార్త:

పిల్లలు విద్యతో పాటు తమకు నచ్చిన రంగాల్లో రాణించినప్పుడే తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు సాధ్యమని శివరామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శోభారాణి తెలిపారు. అమెరికాలో నివాసం ఉంటున్న పీలేరు వాసి సుమలత తన సొంత ఊరిపై మమకారంతో శనివారం పీలేరు మండలంలోని గ్రామీణ ప్రాంతాల ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను తన తండ్రి, పీలేరు సొసైటీ బ్యాంక్ అప్రైజరైన రాజేంద్రాచారి ద్వారా ప్రధానం చేయించారు. ఈ కార్యక్రమాలను పీలేరు మండలం, రేగళ్ళు పంచాయతీ, శెట్టిపల్లి, దొడ్డిపల్లి పంచాయతి, శివరామపురం, పీలేరు టౌన్ లోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి వివిధ రకాల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి కావాలని కోరుకుంటూ వారికి ఆశీస్సులు తెలియజేశారు. శెట్టిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రాచపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తన తండ్రి రాజేంద్రాచారి, హెచ్ఎం శోభారాణిల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

## ఆదిత్య కళాశాలలో ఆటోమిషన్‌పై వర్క్‌షాపులు

జ్యోతి ప్రజ్వళన చేస్తున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :

ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్‌స్ట్యూట్‌ఆఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సహకారంతో శనివారం ఆటోమిషన్, ప్రోటోటైప్ ప్రాసెస్ డిజైన్ అండ్ డెవలప్‌మెంటెలపై వర్క్‌షాపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఈ విభాగానికి చెందిన విద్యార్థులు, ఏఐఅండ్‌డిఎస్ నుంచి ప్యాకల్టీ సభ్యులు, బిటెక్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వర్కషాపును సిట్రిక్స్ సిస్టమ్స్‌లో సీనియర్ క్లౌడ్ ఇంజనీర్ డి.మంజునాథ్‌రెడ్డి రీసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ వర్క్‌షాపును కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌బాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో అవిష్కరణ, వ్యవస్థాపకత యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి వాస్తవ ప్రపంచ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయాలని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలనో డాక్టర్ రోహిణి, రిసోర్స్ పర్సన్, విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ గడువుని పెంచండి...

పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జెండాల మహబూబ్ బాషా

ఖాజీపేట, మార్చి 22, ప్రభాతవార్త:

రేషన్ కార్డుదారులు ఈ కేవైసి చేయించుకోవడానికి గడువుని మరింత పెంచాలని తెదేపా కడప పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి, ఖాజీపేట తెదేపా నాయకులు జెండాల మహబూబ్ బాషా కోరారు. శనివారం నాడు విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ చేయాలని నిర్ణయించిందని బోగస్ కార్డుదారుల ఏరివేతకు ఈ మంచి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కానీ ఈ కేవైసీ చేయించుకోవడానికి మార్చి 31వ తేది వరకే గడువు ఇచ్చిందని కానీ ప్రస్తుత పరీక్షల కాలంలో కొందరు విధ్యార్థులు హాస్టల్‌లో ఉండి పరీక్షలు రాస్తున్నారని మరికొందరు ఇంజనీరింగ్ విధ్యార్థులు హాస్టల్‌లో ఉండి తరగతులకు హాజరు అవుతున్నారు కనుక రేషన్ కార్డులలో ఉన్న సభ్యులందరూ తమ ఆధార్‌కార్డులు తీసుకెళ్లి రేషన్ డీలర్ల వద్ద వ్యక్తిగతంగా హాజరుకావటానికి ఇబ్బందిగా ఉంది అన్న విశయాన్ని గుర్తించి, పరిశీలించి ప్రతి ఒక్కరూ ఈ కేవైసి తప్పకుండా చేయించుకోవాలని అంటే గడువు ఏప్రిల్ 30వరకు పెంచినచో ప్రతి ఒక్కరూ అవకాశం సద్వినియోగం చేసుకుంటారని రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ గారికి, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారికి, కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌లను అభ్యసిస్తున్నాను అని తెలిపారు.

## బ్యాంకులు రుణాలు మంజూరు చేసే విషయంలో తస్మాత్ జాగ్రత్త

(రుణ పత్రాల పరిశీలనపై సుప్రీం కోర్టు కీలక సూచనలు)

బద్వేలు లీగల్, మార్చి 22 ప్రభాతవార్త:

ఆస్తులను తనఖా పెట్టుకొని రుణాలు మంజూరు చేసే సందర్భంలో అప్రమత్తంగా వ్యవహరించాలని బ్యాంకర్లకు సుప్రీం కోర్టు సూచించింది. ఆస్తుల మీద రుణాలు మంజూరు చేసే సమయంలో తనఖాకు వచ్చిన ఆస్తులపై ఏవైనా వివాదాలున్నాయా? లేవా? అనేటటువంటి అంశాల పట్ల సుధీర్ఘ దృష్టి సారించాలని, ఆస్తుల యజమానులు ఎవరనే విషయాన్ని తెలిపే సమగ్రమైన టైటిల్ సెర్చ్ రిపోర్టుల ప్రాముఖ్యతను మరింత గుర్తించాలని పేర్కొంది. బ్యాంకులు రుణం మంజూరు చేసే ముందు టైటిల్ సెర్చ్ రిపోర్టులను సిద్ధం చేయడానికి ప్రామాణికమైన ఆచరణాత్మక నిబంధనలతో కూడిన మార్గ దర్శకాలను రూపొందించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు న్యాయ స్థానం నొక్కి వక్కానించింది. అలాగే సరైన నిర్ధారణ లేకుండా తప్పుడు ఆస్తి పత్రాలపై రుణాలను మంజూరు చేసే బ్యాంక్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కూడా తగిన నిబంధనలు రూపొందించాలని పేర్కొనింది. రుణాల మంజూరు విషయంలో నకిలీ, అసమగ్రంగా, మోసపూరితంగా ఉన్న ఆస్తి పత్రాల పట్ల బ్యాంకులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం వుందని కూడా తెలిపింది. టైటిల్ సెర్చ్ రిపోర్టులకు సంబంధించిన ఫీజులు, ఖర్చుల కోసం కూడా ప్రామాణిక మార్గదర్శకాలు ఉండాలని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. టైటిల్ వివాదాలు ఉన్నట్లు గుర్తించిన సందర్భంలో తీసుకోవలసిన చర్యలపై ప్రామాణికమైన మార్గదర్శకాలను కూడా రూపొందించాలని సుప్రీం కోర్టు ధర్మాసనం తెలిపింది. యాజమాన్యాన్ని ధృవీకరించడం, ప్రతికూల క్లెయిం లేవని నిర్ధారించడం, ఆస్తికి సంబంధించిన స్పష్టమైన చట్ట పరమైన స్థితిని నిర్ధారించడం ద్వారా మోసపూరిత లావాదేవీలను నిరోధించవచ్చని కోర్టు అభిప్రాయపడింది. బ్యాంకులు రుణం మంజూరు చేసే ముందు టైటిల్ సెర్చ్ రిపోర్టును నియంత్రించే స్టాండర్డ్ మెకానిజం అంటూ ఏదీ ఇప్పటి వరకూ ఆర్‌బిఐ రూపొందించలేదు. ఎం ప్యానల్ న్యాయవాదులు తయారుచేసిన టైటిల్ సెర్చ్ రిపోర్టులపై బ్యాంకులు ఆధారపడుతున్నాయి. టైటిల్ సెర్చ్ రిపోర్టు తయారీకి ఎటువంటి ప్రామాణికీకరణ లేదని ఓ వ్యాజ్యములో సుప్రీం కోర్టు బ్యాంకర్లను ఉద్దేశించి కీలక సూచనలు చేసింది. (సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండ్ ఎన్ఆర్ఐ ఎదిరి ప్రభా జైన్ అండ్ అదర్స్)

## ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహణ

రాయచోటి మార్చి 22 ప్రభాతవార్త

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నీటి ప్రాముఖ్యతను అవగతం చేసుకుని దుర్వినియోగాన్ని అరికట్టాలి అని సూచించారు. వర్షపు నీటిని భద్రపరచడం, ఇంకుడు గుంతల నిర్మాణం, తక్కువ నీటి వినియోగంతో సాగు చేసుకునే పద్ధతులు, పునరుత్పాదక ఇంధన వినియోగం, గ్రీన్ టెక్నాలజీ ఉపయోగించడం వంటి చర్యల ద్వారా భూమి, వాయు, జల కాలుష్యాలను తగ్గించవచ్చని ఆయన తెలిపారు. ఎన్ఎస్ఎస్ అధికారి కే. రెడ్డయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం, పరిశ్రమలు, శాస్త్రవేత్తలు, సామాజిక సంస్థలు కలిసి సమాలోచనలతో పనిచేస్తే భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు. కళాశాల ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ మాట్లాడుతూ, చిన్న నీటి బిందువుల కలయిక సముద్రం అవుతుందని, కనుక నీటి ప్రతి తుంపరను జాగ్రత్తగా వినియోగించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. ఈ